www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే
QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.
వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 162 | ఆదివారం, మార్చి 03 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

- సొంత జాగా ఉంటే ఐదులక్షలు
- జాగా లేనివారికి భూమితో పాటు ఐదులక్షలు
- పథకం అమలుకు సిఎం రేవంత్ కసరత్తు
- విధివిధానాలు రూపొందించాలని ఆదేశాలు
- 11న పథకం ప్రారంభించేలా ఏర్పాట్లు



# ఇక ఇందిరమ్మ ఇళ్ల పథకం

**హైదరాబాద్,క్విక్ టుడే :** ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం స్పీడ్ పెంచింది. ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి మరో గ్యారంటీ అమలుపై కసరత్తు చేస్తున్నారు. మార్చి 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని నిర్ణయించారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి. ఇల్లు లేని అర్హులందరికీ పథకం వర్తింపజేయాలని, అందుకు అనుగుణంగా వెంటనే విధివిధానాలను తయారు చేయాలని సూచించారు.
ఈ పథకంలో ఇంటిస్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇస్తారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ. 5 లక్షలు అందిస్తారు. అందుకు సంబంధించిన నిబంధనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీఎంతో పాటు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సమావేశంలో ఉన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఎన్నికల సమయంలో 6 గ్యారంటీల్లో భాగంగా హామీ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మార్చి 11న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టనుంది.

మిగతా 4లో...



ఇందిరమ్మ ఇండ్లు

## అంగన్‌వాడీల్లో సిసి కెమెరాల ఏర్పాటు

- పౌష్టికాహారం దుర్వినియోగం కాకుండా చర్యలు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు



**హైదరాబాద్,క్విక్ టుడే :** అంగన్వాడీల ద్వారా గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పౌష్టికాహారం దుర్వినియోగం కాకుండా చూడాలని స్పష్టం చేశారు. మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమశాఖపై అధికరులతో సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ హాజరు ఉండేలా చూడాలని ఆదేశించారు. కేంద్రాలకు సొంత భవనాలపై దృష్టి సారించాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో మొబైల్ అంగన్వాడీ కేంద్రాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, బయోమెట్రిక్ హాజరు ఉండేలా చూడాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో మహిళా, శిశు,

మిగతా 4లో...

## యాదాద్రి కాదు.. యాదగిరిగుట్టనే

- పాతపేరునే కొనసాగిస్తామన్న మంత్రి కోమటిరెడ్డి
- త్వరలోనే జీవో విడుదల చేస్తామని వెల్లడి
- కాళేశ్వరానికి చీఫ్ ఇంజనీర్ కెసిఆర్ ఎందుకు వెళ్లలేదని ప్రశ్న



**హైదరాబాద్,క్విక్ టుడే :** యాదాద్రి కాదు ఇకపై యాదగిరిగుట్టగా పిలువబుడుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మారుస్తూ త్వరలోనే జీఓ విడుదల చేస్తామని కోమటిరెడ్డి వెల్లడించారు. ఆయన శనివారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'ఎమ్మెల్యే కేటీఆర్ ఇప్పటికీ తండ్రి కేసీఆర్ చాటు కొడుకే. నేను ఉద్యమాలు చేసి వచ్చాను. మేం జీరో బిల్ ఇచ్చినట్టు.. కేటీఆర్‌కి జీరో నాలెడ్జ్ ఉంది. నాలెడ్జ్ లేని

మిగతా 4లో...



## నిమిషం.. సడలింపు

- ఐదు నిమిషాలు ఆలస్యమైనా పరీక్షకు అనుమతి
- ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

వివరాలు 4లో

## టీఎస్ఆర్టీసీకి జాతీయస్థాయి అవార్డుల పంట

- పలు కేటగిరీల్లో ఆర్టిసికి ఐదు అవార్డులు
- హర్షం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం, ఎండి సజ్జన్నార్




తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టీఎస్ఆర్టీసీకి జాతీయస్థాయి అవార్డుల పంట పండింది

వివరాలు 4లో

## బిజెపి జాబితాలో 9మందికి ఛాన్స్

- మల్కాజిగిరి దక్కించుకున్న ఈటెల రాజేందర్
- పార్టీలో చేరిన బిబి పాటిల్, భరత్‌లకు చోటు



**న్యూఢిల్లీ,క్విక్ టుడే :** రాబోయే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ శనివారం తొలి విడత అభ్యర్థులను ప్రకటించగా ముగ్గురు సిట్టింగ్ ఎంపిలకు తిరిగి అవే స్థానాలు దక్కాయి.
ఈటెల రాజే ందర్ మల్కాజిగిరి నుంచి సీటు దక్కించు కున్నారు. మెదక్‌పై రఘునందన్ రావు విష యంలో స్పష్టత రావాల్సి ఉంది. లోక్‌సభ ఎన్ని కలకు బీజేపీ ప్రధాన కార్యదర్శి జాబితాను ఢిల్లీలో విలేకరుల

మిగతా 4లో...

## కంటోన్మెంట్ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగింత!

- కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- రక్షణశాఖ భూమిని బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ

**హైదరాబాద్,క్విక్ టుడే :** తెలంగాణ ప్రజలకు మరో కానుక ప్రకటించింది. హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లి, తిరుమలగిరి ప్రాంతాల్లో ఇక ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్

మిగతా 4లో...

# పదేళ్ల బీఆర్ఎస్ కష్టానికి ఫలితం దక్కింది

- రక్షణశాఖ భూములా అప్పగింతపై కేటీఆర్

**హైదరాబాద్,క్విక్ టుడే :** అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి పదేళ్ల పాటు ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు బీఆర్ఎస్ చేసిన సుదీర్ఘ పోరాటం ఫలించడం సంతోషంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్-కరీంనగర్ రాజీవ్ రహదారి, హైదరాబాద్-నాగపూర్ జాతీయ రహదారి రూట్లలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి రక్షణ శాఖ భూములు ఇవ్వడానికి కేంద్రం పచ్చజెండా ఊపడం పట్ల కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీ సాధించిన విజయమని గుర్తు



చేశారు. గత ఏడాది జూలై 31న జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం వీటిపై నిర్ణయం తీసుకుందని, దానికి అనుగుణంగా కేంద్రం ఆమోదం తెలపడం హర్షించదగ్గ పరిణా మమని పేర్కొన్నారు. గతంలోనే రక్షణశాఖ తమ ఆధీనంలోని 33 ఎకరాలను కేటాయించిందని, ఇప్పుడు మరో 150 ఎకరాలను కూడా అప్పగించేందుకు ముందుకు రావడంతో స్కైవేల నిర్మాణానికి ఉన్న అన్ని అడ్డంకులు తొలగిపోయాయని కేటీఆర్ వెల్లడించారు. ఈ రెండు రూట్లలో రక్షణ శాఖ భూములు

మిగతా 4లో...

## లోక్‌సభ ఎన్నికలకు బిజెపి తొలిజాబితా

- 195మందితో జాబితా విడుదల
- వారణాసి నుంచి మోడీ, గాంధీనగర్ నుంచి షా
- దివంగత సుష్మస్వరాజ్ తనయ బాన్సురాకు టిక్కెట్
- గుణ నుంచి జ్యోతిరాదిత్య..పోరుబందర్ నుంచి మన్సూఖ్
- జాబితాలో చోటు దక్కించుకున్న 9మంది తెలంగాణవాసులు



**న్యూఢిల్లీ,క్విక్ టుడే :** లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ అధిష్ఠానం ప్రకటించింది. 195 మంది అభ్యర్థులు మొదటి జాబితాలో చోటుచేసుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి మరో సారి పోటీ చేయనున్నారు. అమిత్‌షా గుజరాత్ గాంధీనగర్ నుంచి, సుష్మా స్వరాజ్ కుమార్తె బాన్సుర స్వరాజ్ న్యూఢిల్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేయనున్నారు. 34 మంది కేంద్ర మంత్రులు ఈ జాబితాలో చోటుచేసుకున్నారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ నేతలు ప్రధాన కార్యదర్శి వినోద్ తావడే విడుదల చేశారు. 16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 195 స్థానాలకు అభ్యర్థులను సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మీటింగ్‌లో ఖరారు చేసినట్టు తావడే తెలిపారు.

మిగతా 4లో...

# నేడు పల్స్ పోలియో..



### ఐదేళ్లలోపు పిల్లలకు చుక్కల మందు...
### జిల్లాలో 4, 87,253 మంది చిన్నారులకు ఇమ్యునైజేషన్..
### 1093 బూత్‌ల ద్వారా పంపిణీ..
### వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలి...
### డీఎంహెచ్ఓ రఘునాథస్వామి

**మేడ్చల్ మార్చి 2 :** పోలియో వ్యాధి నివారణ ప్రక్రియలో బాగంగా ఈ నెల 3న ఆదివారం జిల్లాలోని ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా వైద్యాధికారి రఘునాథస్వామి తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పిల్లలందరికి ఒకే రోజు చుక్కలు వేయాలన్నది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమం రెగ్యులర్‌గా నిర్వహించే దానికి అదనమని, పొరుగు దేశాలైన పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లలో పోలియో కేసులు వస్తున్నందున దీని నివారణకు ప్రపంచ ఆరోగ్య సంస్థ కంకణం కట్టుకుందని వివరించారు. వంద శాతం లక్ష్యాన్ని సాధించే లక్ష్యంతో పోలియో చుక్కల పంపిణీని ముందుకు తీసుకుపోతున్నామన్నారు. జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామని 1093 బూత్‌ల ద్వారా 4,87,523 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. మొదటి రోజు బూతుల వారీగా, ఆ తర్వాత మూడు రోజుల పాటు ఇంటింటికి తిరిగి పిల్లలందరకి చుక్కలు వేస్తామన్నారు. హైరిస్క్ ఏరియాలో చుక ్కలు వేసేందుకు ప్రత్యేక మొబైల్ టీంలు ఏర్పాటు చేశామని జిల్లాలో 39 మొబైల్ టీంలు ఏర్పాటు చేశామన్నారు. నేడు ఉప్పల్‌లో ఉదయం 7 గంటలకు ఎమ్మెల్యే చేతులమీదుగా కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని, మిగిలిన ప్రాంతాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో వైద్యులు సరస్వతి, కౌశిక్‌లు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణ సేవా సంఘం
# నూతన కార్యవర్గ సభ్యులకు సన్మానం
### - సత్కరించిన పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి



**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** పీర్జాదిగూడ నగర నాయీబ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా శాలువాలతో సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ఈ ప్రజా పాలనలో కుల సంఘాలకు న్యాయం చేయటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అమలు పరిచిన ప్రతి పథకాన్ని వీరి సంఘానికి అందేలా కృషి చేస్తాం అని అన్నారు. కార్యక్రమం లో నూతన కార్యవర్గం నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు మాచర్ల హరీష్,ఉపాధ్యక్షుడు శ్రీరాముల నరేష్, ప్రదనకార్యదర్శి సింగిరాల వెంకటేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ వేయా కల్ల రాజు,శ్రీరాముల నాగభూషణం, కోశాధికారి పగిడిపాల స్వామి, గౌరవ అధ్యక్షులు నాలపొగుల నర్సింహ, దశరద్ కోమరవెల్లి, సంఘం పెద్దలు మాచర్ల రవి, ఆర్గనైజర్స్ తాడూర్ రవీందర్, సతీష్ శనగపూల, వేములశ్రీనివాస్, సలహదారులు శ్రీనివాస్ జంపాల, కొత్వాల రవీందర్, సింగిరాల సంపత్, కొత్వాల బాలచందర్, బాలాజీ,గిరి, దినేష్, శ్రవణ్, కనకయ్య, రజనీకాంత్, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 16 న జాతీయ లోక్ అదాలత్

**నల్లగొండ, మార్చి 2 (క్విక్ టుడే ) :** నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో ఈనెల 16 న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు పర్యవేక్షణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు సంస్థ సెక్రటరీ బి.దీప్తి తెలిపారు. లోక్ అదాలత్ లో సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటార్ వాహనాల, ప్రమాద బీమా, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్, భూ వివాదాల కేసులు పరిష్కరించుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సత్వర న్యాయాన్ని పొందాలని వారు సూచించారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్



**భద్రాద్రి జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** పినపాక మండలం బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కరుణాకర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై వెంకటప్పయ్య పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సిఐ కరుణాకర్ మాట్లాడుతూ తన సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా చట్ట వ్యతిరేకంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రజలు సహకరించాలని సందర్భంగా కోరారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

### పల్స్ పోలియో అంతం మనందరి పంతం
### పోలియోను తరిమేద్దాం అందమైన ప్రపంచాన్ని నిర్మిద్దాం
### ప్రతి డోసు ఎంతో ముఖ్యం పోలియో రాకుండా చేస్తుంది సాయం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :**

కొత్తగూడెం ఓల్డ్ డిపో మ్నెర్రేడు బ్రిడ్జి నుండి రైల్వే స్టేషన్ వరకు పల్స్ పోలియో కార్యక్రమం పై డిఎంహెచ్వో డాక్టర్ జె వి ఎల్ శిరీష ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి మూడో తారీఖు నుండి మూడు రోజులు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా జిల్లాలోని 925 బూతులు 92 రూట్లు 38 ట్రాన్సిట్ సెంటర్లు 38 మొబైల్ టీంల ద్వారా పల్స్ పోలియో కార్యక్రమాలు నిర్వహిస్తామని డాక్టర్ శిరీష డి ఎం హెచ్ ఓ తెలియజేసినారు మొత్తం 98358 మంది జీరో నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిపాటి నర్సింగ్ కాలేజీ విద్యార్థులు రేగళ్ల సుజాతనగర్ సఫాయి బస్తీ పాత కొత్తగూడెం రామవరం ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ జెవిఎల్ శిరీష డాక్టర్ బాలాజీ ప్రోగ్రాం ఆఫీసర్ చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్, డాక్టర్ మధుపరం పిఓఎన్ సిడి, డాక్టర్ స్పందన పిఓ మలేరియా, పైఈజ్ మోయుద్దీన్ డివై డి ఈ ఎం ఓ. జి నాగభూషణం సిహెచ్ఓ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగాలలో క్రిడాకారులకు రిజర్వేషన్లు కల్పించాలి
### జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఎమ్మెల్యే కు వినతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగుడెం సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు కు ప్రభుత్వ ఉద్యోగాలలో 2018 అప్పటి తెలంగాణ గవర్నమెంట్ విడుదల చేసిన జి ఓ నెంబర్ 5 ప్రకారం ప్రభుత్వ ప్రభుత్వ రంగ సంస్థ లలో క్రీడా కారులకు 2 % రిజర్వేషన్ కల్పించాలని ఆదేశించారు. తరువాత జరిగిన నియామకాలలో ఫారెస్టు పంచాయతీ రాజ్ వంటి కొన్ని ఉద్యోగాలలో క్రీడాకారులకు ప్రాధా న్యత ఇవ్వటం జరిగిందని కానీ కొన్ని ప్రభుత్వ సింగరేణి వంటి సంస్థలు విస్మరించాయని దీని వలన క్రీడాకారులు నియామకాలలో చాలా నష్టం వాటిల్లుతుందని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి కె.మహిధర్ ఎమ్మెల్యే కు వివరించారు.కావున జి ఓ నంబర్ 5 ఖచ్చితముగా అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కొరారు.ఈ సందర్బముగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లడుతూ ఈ విషయం చీఫ్ సెక్రటరి సింగరేణి సీఎండీ కు లేఖలు రాసి వారితో మాట్లాడి క్రీడాకారులకు తగు న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా చుంచుపల్లి మండల్ కౌన్సిల్ మెంబర్ ఎండీ బాబ్జి ,జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జాయంట్ సెక్రటరి డి.మల్లికార్జున ,వైస్ ప్రెశిడెంట్ ఎం.నరేశ్ ,జిల్లా బాస్కెట్ బాల్ సెక్రటరి ఇల్లుతూరి ప్రవీణ్ ,జిల్లా కరాటే అసోసియేషన్ సెక్రటరి ఈ .శ్రీదర్ ,జిల్లా యోగ సెక్రటరి గుమలాపురం సత్యనారయణ ,జిల్లా రెస్లింగ్ సెక్రటరి పి .కాసిం హుసేన్ ,జిల్లా టెక్ వన్డో సెక్రటరి ఈ. మొగిలి జిల్లా ఇండియన్ స్టయిలే రెస్లింగ్ సెక్రటరి బరిగెల భూపేష్ పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే
# జరిమానా, జైలు తప్పదు
### నల్లగొండ ట్రాఫిక్ సి ఐ బి. డానియల్ కుమార్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 2 (క్విక్ టుడే) :** మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని ట్రాఫిక్ సిఐ బి. డానియల్ కుమార్ హెచ్చరించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. గతవారం రోజులుగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిని శనివారం 30 మందిని కోర్టులో హాజరు పరచగా అందులో 8 మందికి జైలు ఇందులో ఐదుగురు వ్యక్తులకు రెండు రోజులు జైలు మరియు మిగిలిన ముగ్గురు వ్యక్తులకు ఒకరోజు జైలు, జరిమానా మరియు మిగిలిన 22 మంది వ్యక్తులకు జరిమానా విధించారని వివరించారు. మొత్తం 30 మందికి గాను 25,500/- రూపాయల జరిమాన విధించారని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐతో పాటు, ట్రాఫిక్ ఎస్ఐలు ,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

## అందరినీ ఏకం చేయడమే

# ఆర్య సమాజ్ ధ్యేయం

**- దయానంద్ సేవలను కొనియాడిన యోగా గురువు రాందేవ్**

**- ఘనంగా దయానంద సరస్వతి ద్వి శత జయంతి మహాసభలు**

**- హాజరైన స్వామి ప్రణవానంద సరస్వతి, స్వామి ఆర్యవేశ్**

**నల్గొండ జిల్లా ప్రతినిధి, మార్చి 2 (క్విక్ టుడే) :** వేద మార్గం చూపిన ఆధునిక మహర్షి ఆర్య సమాజ వ్యవస్థాపకులు దయానంద సరస్వతి అని యోగా గురువు రాందేవ్ అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న ఆర్య సమాజ్ మందిరంలో మహర్షి దయానంద సరస్వతి ద్వి శత జన్మ జయంతి మహాసభలు, ఆర్య సమాజ్ 100 సంవత్సరాల వేడుకలకు శనివారం ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆర్య సమాజ్లో జరుగుతున్న హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహర్షి దయానంద సరస్వతి చూపిన మార్గం కోట్లాది మందిలో ఆశలు చిగురించేలా చేశామని, ఆయన చూపిన మార్గం ఆనుసరణీయమన్నారు. మనమంతా ఆర్యులమని ఆధ్యాత్మిక మార్గాన్ని కలిసి కట్టుగా మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు. ప్రాచీన గురుకులాలను మరింత అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్లడంతో పాటు నూతన గురుకులాలను ప్రారంభించి యువత, విద్యార్థులలో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించాలన్నారు. భారతీయ సనాతన ధర్మాన్ని కాపాడుకోవడానికి మహర్షి దయానంద సరస్వతి ఆర్య సమాజం స్థాపించారన్నారు. ఆర్య సమాజ్ ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ముందుకు సాగాలన్నారు. భారతీయ జీవన విధానమే సనాతన ధర్మమని దాన్ని విదేశీయులు విచ్చినం చేస్తున్న వేళ దయానంద సరస్వతి అందరిని ఏకం చేయడం కోసం ఆర్య సమాజ్ స్థాపించారని చెప్పారు. ధర్మాన్ని కాపాడడం కోసం వేద ప్రచారం చేస్తూ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని 200 సంవత్సరాల క్రితం ఆయన స్థాపించిన ఆర్య సమాజం ఆనాటి విలువలను కాపాడుకుంటూ మన సంస్కృతి, సాంప్రదాయాలను ముందు తరాలకు అందజేస్తుందన్నారు. భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ కుల, మతాలకు అతీతంగా గురుకులాలను స్థాపించి వేదాభ్యాసం నేర్పిస్తూ ముందుకెళుతున్న ఆర్య సమాజ కార్యక్రమాలు అభినందనీయమన్నారు. దయానంద సరస్వతి జయంతి ఉత్సవాలతో పాటు ఆర్య సమాజంలో నిర్వహించడాన్ని అభినందించారు. స్త్రీ పురుషులకు మన సంస్కృతి సాంప్రదాయం నేర్పించడంతోపాటు నృత్యం, కర్రసాము, గో సంరక్షణ లాంటి సేవా కార్యక్రమాలను ఆర్య సమాజ్ లో కొనసాగిస్తున్నారన్నారు. రామరాజ్యంతో మన ధర్మం కాపాడబడుతుందని త్వరలోనే దేశంలో రామరాజ్యం వస్తుందన్నారు. ఆర్య సమాజ్ ఏర్పాటు చేసి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నల్గొండ లాంటి ప్రదేశానికి రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వేద పాఠశాల విద్యార్థులను నృత్య ప్రదర్శన అకట్టుకోగా యోగా విద్యార్థులు స్వామి రాందేవ్ ఎదుట యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా నూతనంగా రూపొందించిన సనాతన ధర్మాన్ని తెలియజేసే పలు పుస్తకాలను సభలో యోగా గురువు స్వామి రాందేవ్ ఆవిష్కరించారు. ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్, హైదరాబాద్ లోని మలక్పేట, డెహ్రాడోన్ రాష్ట్రాలలోని గురుకులాలకు చెందిన ఆచార్య విద్యార్థిని విద్యార్థులు మంత్రోచ్చవాలతో యజ్ఞాన్ని సాగించారు. ఈ మహాసభలకు మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, హర్యానా, ముంబై, హైదరాబాద్, ఢిల్లీ ప్రాంతాలకు చెందిన సాధువులు ఆర్య సమాజ్ పండితులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో వైదిక గురుకుల సంచాలకులు స్వామి ప్రణయానంద స్వామి, ఢిల్లీ సర్వదేశిక ఆర్య ప్రతినిధి సభ స్వామి ఆర్యవేశ్, ఆర్య సమాజ్ మందిర్ రాష్ట్ర అధ్యక్షులు విఠల్ రావు, జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి కృష్ణారెడ్డి, మాజీ డీఎస్పీ, ఆచార్య నళిని, కార్యదర్శి గోపాల్ రెడ్డి, లక్ష్మీనరసింహారావు, కంది సూర్యనారాయణ, శంకర్, కందిమట్టపల్లి, ఎస్. రవి, ప్రసాద్, కోటయ్య పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

**- మహిళా భద్రతకు ప్రథమ ప్రాధాన్యం**

**- బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చు**

**- రాచకొండ సీపీ తరుణ్ జోషి ఐపిఎస్**





**హైదరాబాద్, క్విక్ టుడే :**
రాచకొండ కమిషనరేట్ పరిధిలో పోలీసు స్టేషన్లలో సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐపిఎస్ ఈ రోజు భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్, బీబీనగర్ పోలీసు స్టేషన్, భువనగిరి సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని, ప్రజలతో మమేకమై పని చేయాలని, బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా పని వాతావరణం ఉండాలని సూచించారు. మహి ళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పిల్లల చేతిలో హింసను, నిరాదరణ ఎదుర్కొంటూ పోలీస్ స్టేషన్ కు స్వయంగా రాలేని బాధితులు రాచకొండ వాట్సాప్ కంట్రోల్ రూమ్ 8712662111 నంబర్ కి గానీ, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా తక్షణమే స్పందించి బాధితులకు సత్వర న్యాయం చేకూరుస్తామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.

ఈ కార్య క్రమంలో యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఐపిఎస్, భువనగిరి ఏసిపి, మరియు ఇతర సిఏఆర్ హెడ్ క్వార్టర్స్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళా రక్షణలో షి టీమ్స్ బృందాలు

**- అడుగడునా నిఘా కళ్లతో షీ టీం బృందాల పర్యవేక్షణ**

**- ఫిర్యాదుల స్వీకరణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం**

**- జిల్లా పరిధిలో ఫిబ్రవరి నెలలో మొత్తం 17 ఫిర్యాదులకు పరిష్కారం**

**- మహిళలను వేదిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- జిల్లా యస్.పి చందనా దీప్తి**




**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 2 (క్విక్ టుడే ) :**
నల్లగొండ షీ టీమ్ పోలీస్ బృందాలు జిల్లా వ్యాప్తంగా జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ ఇలా ప్రతి చోటా డేగ కళ్లతో పర్యవేక్షణ చేస్తూ లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ మొదలు ప్రతి అంశంలో మహిళలకు ధైర్యాన్ని కల్పిస్తూ నిరంతరం ముందుకు సాగుతూ ఉన్నాయి అని జిల్లా యస్.పి చందన దీప్తి తెలిపారు. నల్లగొండ షీ టీమ్స్ బృందాలు రక్షణ కల్పించే విషయంలోనే కాక మహిళలు నేరుగా పోలీస్ స్టేషన్లకు రావాల్సిన అవసరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ డయల్ 100 ద్వారా, పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ.ఆర్ కోడ్ స్కానింగ్ పద్ధతిలో, వాట్స్ అప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా పిర్యాదు చేసే అవకాశాన్ని మహిళలకు కల్పించి నిరంతరం షీ టీమ్స్ వారి వెన్నంటి నిలిచేలా ముందుకు సాగుతున్నాయనీ తెలిపారు. నల్లగొండ జిల్లా పరిధిలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులకు, మహిళా ఉద్యోగులకు, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు.

చైల్డ్ మారేజి, గర్భస్థ శిశువుల అబార్షన్, ఆడపిల్లలను అమ్మకం, లింగ నిర్ధారణ, మైనర్ బాలికలు, మహిళలపై లైంగిక వేదింపులు, గంజాయి, మత్తుపదార్థాలు, గుర్తు తెలియన వ్యక్తుల సంచారం వంటి సమాచారం జిల్లా ప్రజలకు తెలిస్తే సమాచారం అందించాలి. ఇందుకోసం జిల్లా ఎస్పీ 8712670200, షీ టీమ్ నల్లగొండ %--%8712670235, షీ టిమ్ మిర్యాలగూడ ఎస్సై కోటేష్ 8096004465 నంబర్లకు సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయి.



సామాజిక మద్యమాల పట్ల జాగ్రత్తగా ఉండాలి..
సామాజిక మద్యమాలైన ఫేస్ బుక్, ఇన్స్టాగ్రం లాంటి వాటిలో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి వాటి ద్వారా పరిచయం పెంచుకోవడం, ఫోటోలు తీసుకొని మోసం చేస్తున్న కేసులు, వాట్సప్ ఫోటోలను స్క్రీన్ షాట్ తీసుకొని వాటిని మార్ఫింగ్ చేసి వాటినే ఆ అమ్మా యికి పంపి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, అందువల్ల మహిళలు, యువతులు, అమ్మాయిలు చాలా జ్రాగ్రత్తగా ఉండాలని, సామాజిక మాధ్యమాలలో ఫోటోలు షేర్ చేసేటప్పుడు ఆలోచించి పోస్టు చేయాలని అన్నారు. అదే విధంగా పోస్ట్ చేసే ఫోటోలు ప్రైవసీలో ఉండేలా చూసుకోవాలని, సామాజిక మాధ్యమాలలో తెలియని ఫోన్కాల్స్ వస్తే వాటికి స్పందిచవద్దు అని పేర్కొన్నారు.

**ఫిబ్రవరిలో నెలలో మొత్తం పిర్యాదుల వివరాలు**
- మొత్తం పిర్యాదుల పరిష్కారం -17
- పెట్టి కేసులు -11
- కౌన్సెలింగ్, వార్నింగ్ ఇచ్చిన పర్సన్స్ -13
- హాట్ స్పాట్ విజిటింగ్ -88
- అవేర్నెస్ ప్రోగ్రామ్స్ -30

### జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో

## ఎన్జీ కళాశాలలో క్యాంపస్ క్లీనింగ్



**నల్లగొండ. మార్చి 2 (క్విక్ టుడే ) :** స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాల (స్వ) నందు జాతీయ సేవా పథకం ( ఎన్. ఎస్. ఎస్) యూనిట్ - 1 ఆధ్వర్యంలో, కళాశాల "క్యాంపస్ క్లీనింగ్" కార్యక్రమంలో భాగంగా, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల పార్కింగ్ పరిసరాలలో, గ్రంథాలయం వెనుక వైపు ఉన్న చెత్తను, కంప చెట్లను తొలగించి కళాశాల పరిసరాలను శుభ్రం చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్,మునీర్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ యూనిట్- 1 ప్రోగ్రాం ఆఫీసర్ ఈ.యాదగిరి రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కడారి మల్లేష్, లైబ్రేరియన్ డా.దుర్గాప్రసాద్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

**ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపల్లి బిక్షపతి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 2 (క్విక్ టుడే) :** తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ ను ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం తుంగతుర్తి లో జరిగినటువంటి ఆత్మీయ సమ్మేళనానికి హాజరై ఎమ్మెల్యే మందుల శామ్యూల్ ను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని, జీవో నెంబర్ 2 అడ్వకేసి పదాన్ని తొలగించాలని జీవో నెంబర్ 342 అమలు చేసి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు బెడ్ హాయ్ రెడికేషన్ చేయుటకు అవకాశం కల్పించాలని ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరారు . ఎస్సీ ఎస్టీ విద్యార్థి సమస్యలను సైతం అసెంబ్లీలో ప్రస్తావించే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా అధ్యక్షులు బోయ రాములు బహుజన టీచర్స్ యూనియన్ నాయకులు ఇటికాల రవీందర్, ఎర్ర యాదగిరి సూర్యాపేట మాజీ జిల్లా అధ్యక్షులు మిట్ట గడపల రామ్మోహన్, దర్శనం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**నల్లగొండ మార్చి 2 (క్విక్ టుడే) :** అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు నేటికీ కొంతమందికి జనవరి నెల వేతనాలు రాలేదని వెంటనే జనవరి ఫిబ్రవరి వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య కోరారు. శనివారం నల్లగొండ ప్రాజెక్టు సీనియర్ అసిస్టెంట్ భాసిథ్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ సాఫ్ట్వేర్ ప్రాబ్లం తో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1200 మందికి జనవరి నెల వేతనం ఇంకా అకౌంట్లో పడలేదని తెలిపారు. వేతనాలు పడని వారి అకౌంట్లు సరిచేసి వెంటనే వేతనాలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే అంగన్వాడీ కేంద్రాలకు ఒక పూట బడి, వేసవి సెలవులు అమలు చేయాలని కోరారు. ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటున్నందున చిన్న పిల్లలు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉంటుందని గమనించి అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నలగొండ ప్రాజెక్టు అధ్యక్షురాలు పి సరిత సభ్యులు రాజేశ్వరి, పూలమ్మ సంధ్య నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ కు స్థలాన్ని కేటాయించండి

### ఎంపిడిఓ ఆఫీస్ ముందు ఉన్న స్థలం ఇవ్వాలి

### : కొమ్ము యాదయ్య మహరాజ్

**నల్లగొండ, మార్చి2 (క్విక్ టుడే ) :**
నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలోని ఎంపిడిఓ ఆఫీస్ముందు స్థలాని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు కేటాయించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు కొమ్ము యాదయ్య మహరాజ్ కోరారు. శనివారం ఆయన ఒక పత్రిక పట్టణ విడుదల చేశారు. సంబంధిత అధికారులను కోరుతున్నారు. పట్టణంలోని ఎంపిడిఓ ఆఫీస్ ముందు ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలాన్ని స్థానిక విలేకర్లకు ఇవ్వాలని సూచించారు.

# నిమిషం.. సడలింపు

## ఐదు నిమిషాలు ఆలస్యమైనా పరీక్షకు అనుమతి
## ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

**హైదరాబాద్,మార్చి2:** ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి లేదని తెలిపింది. దీంతో ఇప్పటి విద్యార్థులు చాలాఇబ్బందులు పడుతున్నారు. కొందరు విద్యార్థులు పరీక్షలు కూడా రాయకుండానే వెనుదిరిగారు. ఆదిలాబాద్ లో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో స్పందించిన ప్రభుత్వం నిమిషం ఆలస్యాన్ని ఎత్తివేసింది. అంతేకాదు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా..అనుమతించాలని ఇంటర్ బోర్డు జిల్లా అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లను ఆదేశించింది. దీంతో ఆలస్యంగా వచ్చే వారిని అనుమతించాలని ఇంటర్ విద్యాబోర్డు నిర్ణయించినట్లు తెలుస్తోంది.



# టీఎస్ఆర్టీసీకి జాతీయస్థాయి అవార్డుల పంట

## పలు కేటగిరీల్లో ఆర్టీసికి ఐదు అవార్డులు
## హర్షం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం, ఎండి సజ్జన్నార్

**హైదరాబాద్,మార్చి2:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టీఎస్ఆర్టీసీకి జాతీయస్థాయి అవార్డుల పంట పండింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ ప్రతి ఏటా అందించే ప్రతిష్టాత్మక నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డులు సంస్థకు వరించాయి. 2022-23 ఏడాదికి గానూ రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం, తదితర కేటగిరిల్లో ఈ జాతీయ స్థాయి పురస్కారాలు టీఎస్ఆర్టీసీకి దక్కాయి.రహదారి భద్రతలో ప్రథమ బహుమతి, ఇంధన సామర్థ్య నిర్వహణ మొఫిషిల్ విభాగంలో ప్రథమ, అర్బన్ విభాగంలో ద్వితీయ బహుమతిని టీఎస్ఆర్టీసీ కైవసం చేసుకుంది. సిబ్బంది సంక్షేమం, ఉత్పత్తి కేటగిరిలో ప్రథమ, సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందించినందుకు గాను మరో ప్రథమ బహుమతిని టీఎస్ఆర్టీసీ గెలుచుకుంది. ఐదు అవార్డులను న్యూఢిల్లీలో ఈ నెల 15న టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేస్తున్నట్లు ఏఎస్ఆర్‌టీయూ ప్రకటించింది. టీఎస్ఆర్టీసీ 5 జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకోవడం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది నిబద్దత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు దక్కాయని ఆయన అన్నారు. అవార్డులు వచ్చేలా కృషిచేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందిని అభినందించారు. నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డులను గెలుచుకోవడంతో ప్రజా రవాణా వ్యవస్థలో టీఎస్ఆర్టీసీ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. సంస్థ అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషికి ఈ అవార్డులు చిహ్నామని ఆయన తెలిపారు. 2022-23లో రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం తదితర కేటగిరీల్లో ఈ పురస్కారాలు దక్కాయి. రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణలో ప్రథమ, అర్బన్ విభాగంలో ద్వితీయ బహుమతిని సంస్థ కైవసం చేసుకుంది. సిబ్బంది సంక్షేమం, ఉత్పత్తి కేటగిరీలో ప్రథమ, సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందించినందుకు మరో ప్రథమ బహుమతిని సొంతం చేసుకుంది. ఐదు అవార్డులను న్యూఢిల్లీలో ఈ నెల 15న టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేయనున్నట్టు ఏఎస్ఆర్‌టీయూ ప్రకటించింది. జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకోవడం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు దక్కాయన్నారు. అవార్డులు వచ్చేలా కృషి చేసిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. టీఎస్ఆర్టీసీ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. సంస్థ అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషికి ఈ అవార్డులు నిదర్శనమని పేర్కొన్నారు.



(మొదటి పేజీ తరువాయి)

# అంగన్‌వాడీల్లో సిసి కెమెరాల ఏర్పాటు

దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత శాఖ అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. అంగన్వాడీల్లో గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. అంగన్వాడీల్లో పౌష్టికాహారం దుర్వినియోగం జరగకుండా లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, బయోమెట్రిక్ విధానం ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలపై దృష్టిసారించాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని భవన నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో మొబైల్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## యాదాద్రి కాదు..
# యాదగిరిగుట్టనే

కేటీఆర్ గురించి మాట్లాడడం వృథా. ఫ్లోర్ లీడర్ ఇవ్వకపోతే హరీష్ కూడా బీజేపీలోకి పోతాడు. కాళేశ్వరం కట్టిన చీఫ్ డిజైనర్ కేసీఆర్ మేడిగడ్డ ఎందుకు పోలేదు?. కాళేశ్వరం పనికిరాదని ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ ఇచ్చింది. ప్రజలే కేసీఆర్‌ను నామరూపాలు లేకుండా చేశారు. ఎంపీ అభ్యర్థులపై అంతర్గత సర్వే జరుగుతోంది. భువనగిరి నుండి పోటీ చేయమని రాహుల్ గాంధీని కోరాను. భువనగిరి, ఖమ్మం, నల్గొండలో.. దక్షిణాదిలో టాప్ మెజార్టీ వస్తుంది. మోదీ కంటే రాహుల్ గాంధీ ఎక్కువ మెజారిటీతో గెలుస్తారని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.యాదగిరిగుట్టను కేసీఆర్ సీఎం అయిన తర్వాత అభివృద్ధి చేశారు. యాదాద్రిగా పేరు మార్చారు. కానీ యాదగిరిగుట్టగానే ఎక్కువ మంది పిలుస్తున్నారు. అదేపేరు ఉండాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మరోసారి తెరపైకి వచ్చింది. యాదాద్రి పేరును మళ్లీ యాదగిరిగుట్టగా మారుస్తామని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రెండు రోజుల కిందట ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే ఆలయాన్ని సందర్శిస్తారని చెప్పారు. ఆలయ అభివృద్ధిపై రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పుకొచ్చారు. నెల రోజుల్లోగా సమీక్ష సమావేశం నిర్వహిస్తామని అయిలయ్య వెల్లడించారు. క్షేత్రానికి పూర్వం నుంచి ఉన్న పేరును మార్చడం సరికాదన్న అయిలయ్య.. తిరిగి యాదగిరిగుట్టగా పేరు మార్చే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. అయితే యాదగిరిగుట్టగా ఉన్న పేరును మాజీ సీఎం కేసీఆర్ యాదాద్రిగా మారుస్తూ గతంలో నిర్ణయం తీసుకున్నారు. తిరుమల వెంకన్న ఆలయం స్థాయిలో ఈ ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో యాదాద్రి అని నామకరణం చేస్తూ.. ఆలయాన్ని పునర్నిర్మించాలని నిర్ణయించి నప్పుడు ప్రకటించారు. యాదాద్రి పేరును చినజీయర్ స్వామి సూచించారనే ప్రచారం కూడా జరిగింది. అయితే ఆ తర్వాత యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మారుస్తారనే వార్తలు వచ్చాయి. క్షేత్ర పర్యటనకు అప్పట్లో సీఎంగా ఉన్న కేసీఆర్ వచ్చిన సమయంలో యాదగిరిగుట్ట అనే పేరుతోనే ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటనలు విడుదల చేసింది. దీంతో గుడి పేరును తిరిగి యాదగిరిగుట్టగా మారుస్తున్నారనే వార్తలు వచ్చాయి. అయితే దానిపై ఎలాంటి ఉత్తర్వులు వెలువడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారిక నిర్ణయం తీసుకుని జీవో విడుదల చేసే అవకాశం ఉంది. యాదాద్రి కాదు ఇకపై యాదగిరిగుట్టగా పిలువబుడుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. యాదాద్రి పేరును యాదగిరి గుట్టగా మారుస్తూ త్వరలోనే జీఓ విడుదల చేస్తామని కోమటిరెడ్డి వెల్లడించారు.

# లోక్‌సభ ఎన్నికలకు బిజెపి తొలిజాబితా

బీజేపీ అభ్యర్థుల తొలి జాబితాలో 28 మంది మహిళలు, 47 మంది యువకులు, 18 గిరిజన తెగల అభ్యర్థులు ఉన్నారు. పశ్చిమబెంగాల్ నుంచి 26 మంది అభ్యర్థులను ప్రకటించగా, మధ్యప్రదేశ్ నుంచి 24 స్థానాలు, గుజరాత్ నుంచి 15 స్థానాలు, రాజస్థాన్-15, కేరళ-12, తెలంగాణ-9 మంది, ఢిల్లీ-5, జమ్మూ-2, ఉత్తరాఖండ్-2, గోవా-1, త్రిపుర-1, అండమాన్ 1 స్థానానికి అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఎన్డీయేకు 400 సీట్ల లక్ష్యంగా బీజేపీ ముందుకు వెళ్తుందని, బీజేపీకి 370కి పైగా సీట్లు వస్తాయని ఈ సందర్భంగా తావడే, అర్జున్ పాండే ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ మోదీ నేతృత్వంలోనే బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నట్టు చెప్పారు. లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల జాబితాపై ఇన్నాళ్ల సస్పెన్స్‌కి తెర దించుతూ బీజేపీ ఫస్ట్ లిస్ట్‌ని విడుదల చేసింది. 195 అభ్యర్థులతో కూడిన ఈ జాబితాని వినోద్ తావడే విడుదల చేశారు. ఈ లిస్ట్‌లో మొత్తం 34 మంది మంత్రులున్నారు. 57 మంది ఓబీసీలకు అవకాశమిచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ నుంచి కిరణ్ రిజిజు బరిలోకి దిగనున్నారు. ఉత్తర ఢిల్లీ నుంచి మనోజ్ తివారి పోటీ చేయనున్నారు. గుజరాత్‌లోని పోరుబందర్ నుంచి మన్‌సుఖ్ మాండవియ, అసోంలోని దిబ్రఘర్ నుంచి శర్వానంద్ సోనోవాలా పోటీ చేస్తారని వినోద్ తావడే వెల్లడించారు. జమ్మూకశ్మీర్‌లోని ఉదంపూర్ నుంచి జితేంద్ర సింగ్ పోటీ చేయనున్నారు. త్రిసూర్ నుంచి సురేశ్ గోపీ, పథనం తిట్ట నుంచి ఏకే ఆంటోని బరిలోకి దిగనున్నారు. మధ్యప్రదేశ్‌లోని గుణ నియోజకవర్గం నుంచి జ్యోతిరాదిత్య సింధియా, విదిశా నియోజకవర్గం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ పోటీ చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి వారణాసి నుంచే బరిలోకి దిగనున్నారు. ఎప్పటిలాగే అమిత్ షా గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీ చేయనున్నారు. దాదాపు 15 రోజులుగా ఈ జాబితాపై మేథోమథనం చేస్తోంది అధిష్ఠానం. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, అమిత్ షా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జాబితాని పూర్తిగా పరిశీలించి ఆ తరవాత ఆమోద ముద్ర వేశారు.

# బిజెపి జాబితాలో 9మందికి ఛాన్స్

సమావేశంలో ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో 400 సీట్లే లక్ష్యంగా పని చేయనున్నట్లు వినోద్ తావ్‌డే పేర్కొన్నారు. 195 లోక్‌సభ స్థానాలకు



తొలి జాబితా ప్రకటించిన బీజేపీ.. ఇందులో తెలంగాణ నుంచి తొమ్మిది మందికి అవకాశం దక్కింది. ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు సికింద్రాబాద్ ఎంపీ జీ కిషన్‌రెడ్డి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు అవకాశం కల్పించింది. మల్కాజ్‌గిరి నుంచి ఈటెల రాజేందర్, హైదరాబాద్ మాధవీలత, భువనగిరి బూర నర్సయ్య గౌడ్, నాగర్ కర్నూల్ భరత్ ప్రసాద్, జహీరాబాద్ బీబీ పాటిల్, చేవెళ్ల కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి అవకాశం కల్పించింది. భరత్ ప్రసాద్ ఎంపి రాములు తనయుడు. బిబి పాటిల్ నిన్ననే బిజెపిలో చేరారు.

(మొదటి పేజీ తరువాయి)

## ఇక ఇందిరమ్మ ఇళ్ల పథకం



ఇందుకు సంబంధించి నిబంధనలు, విధి విధానాలు రూపొందించాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇదివరకే సొంత స్థలం ఉన్న వారికైతే ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల రూపాయలు అందించనున్నారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు స్థలంతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షలు అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ నెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన మార్గదర్శకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఇతర అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఢాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద అర్హులందరికీ ఈ పథకం వర్తింపజేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అందుకు అనుగుణంగా విధి విధానాలను తయారు చేయాలన్నారు. ప్రజా పాలనలో నమోదు చేసుకున్న అర్హులందరికీ ముందుగా ప్రాధాన్యమివ్వాలని అన్నారు. గత ప్రభుత్వం డబుల్‌ఇండ్ల నిర్మాణంలో చేసిన తప్పులు జరగకుండా, అసలైన అర్హులకు లబ్ది జరిగేలా చూడాలని అధికారులను అప్రమత్తం చేశారు. ముందుగా ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేయాలని సూచనప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. దశల వారీగా నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడం తమ ప్రభుత్వ సంకల్పమని రేవంత్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటి స్థలం ఉన్న వారికి అదే స్థలంలో కొత్త ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు అందిస్తారు. ఏయే దశల్లో ఈ నిధులను విడుదల చేయాలనే నిబంధనలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. లబ్దిదారులకు అందాల్సిన నిధులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని చెప్పారు.

సొంత జాగాలో ఇల్లు కట్టుకునే వారికి పలు రకాల ఇంటి నమూనాలు, డిజైన్లను తయారు చేయించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. లబ్దిదారులు సొంత ఇల్లు తనకు అనుగుణంగా నిర్మాణం చేపట్టినప్పటికీ తప్పనిసరిగా ఒక వంటగది, టాయిలెట్ ఉండేలా చూడాలన్నారు. ఇంటి నిర్మాణాలను పర్యవేక్షించే బాధ్యతలను వివిధ శాఖల్లో ఉన్న ఇంజనీరింగ్ విభాగాలకు అప్పగించాలని సీఎం సూచించారు. జిల్లా కలెక్టర్ల అధ్వర్యంలో ఇంజనీరింగ్ విభాగాలకు ఈ బాధ్యతలను ఇవ్వాలని చెప్పారు.

(మొదటి పేజీ తరువాయి)

# పదేళ్ల బీఆర్ఎస్ కష్టానికి ఫలితం దక్కింది

ఉండటం వల్ల ఇంతకాలం రోడ్ల విస్తరణ సాధ్యం కాకపోవడం, దశాబ్దాల పాటు ప్రభుత్వాలు ఫ్లైఓవర్ల నిర్మాణానికి చొరవ తీసుకోకపోవడంతో.. ప్రజలు ట్రాఫిక్ సమస్యతో ఇంతకాలం ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. అందుకే 2014 లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఈ రెండు మార్గాల్లో ఎలివేటెడ్ ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం అనేక కీలక ప్రణాళికలు రూపొందించామని, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు అన్ని నిరంతర సంప్రదింపులు జరిపామని తెలిపారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతి సందర్భంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తోపాటు.. తాను, ఇతర మంత్రులు, ఎంపీలు ఢిల్లీ పెద్దలను కలిసి వినతిపత్రాలు అందజేశామని, ప్రతి సందర్భంలో వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎలివేటెడ్ ఫ్లైఓవర్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అన్ని రకాల ప్రణాళికలను కేంద్ర ప్రభుత్వానికి పంపించామని, వారు లేవనెత్తిన ప్రశ్నలకు ఎప్పటికప్పుడు సమాధానాలు అందిస్తూ ప్రక్రియను వేగవంతం చేశామని తెలిపారు. హైదరాబాద్‌లోని రక్షణ శాఖ భూముల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి మార్గం సుగమం కావడంతో ఇక ఆయా రూట్లలో వచ్చి వెళ్లే ప్రజలకు పూర్తిగా ట్రాఫిక్ కష్టాలు పూర్తిగా తీరిపోతాయని కేటీఆర్ సంతోషం వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు గత బీఆర్ఎస్ పదేళ్ల పాటు చేసిన పోరాటంలో భాగస్వాములైన అధికారులకు, యంత్రాంగానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఏ ఒక్కరి వల్లనో ఇది సాధ్యం కాలేదని, ఇది సమిష్టి విజయమని స్పష్టంచేశారు. ఎల్బీనగర్ తో పాటు.. ఇతర రూట్లలో ఇలాంటి అడ్డంకులు లేకపోవడంతో%ొా% గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. యుద్ధప్రాతిపదికన అనేక ఫ్లైఓవర్ల నిర్మాణాలు పూర్తిచేయగలిగామని గుర్తుచేశారు.తమ పాలనలో మెరుపు వేగంతో నిర్మించిన ఫ్లైఓవర్లు, అండర్ పాస్ ల వల్ల హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్యలు శాశ్వతంగా తీరిపోయాయని కేటీఆర్ స్పష్టంచేశారు. తాజాగా జేబీఎస్ నుంచి శామీర్ పేట, ప్యారడైజ్ నుంచి కండ్లకోయ రూట్లలో రెండు ఫ్లై ఓవర్లకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించిన నేపథ్యంలో.. ఇక రాష్ట్ర ప్రభుత్వం వీటి నిర్మాణాలను అత్యధిక ప్రాధాన్యతా క్రమంలో పెట్టుకుని పనులు చేపట్టాలని కోరారు. దశాబ్దాల సమస్యకు పరిష్కారం లభించిన నేపథ్యంలో.. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఎలివేటెడ్ ఫ్లైఓవర్ల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. వీటి వల్ల హైదరాబాద్ నలుదిశలా విస్తరించడంతో పాటు.. ప్రతి రూట్‌లోనూ ప్రగతిపథంలో దూసుకుపోవడానికి మార్గం సుగమమవుతుందని వెల్లడించారు. ఇన్నాళ్లకు తమ పోరాటాన్ని గుర్తించి దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వ పెద్దలకు కేటీఆర్ ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.



# కంటోన్మెంట్ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగింత!

బోర్డు పరిధిలోని రోడ్లను విస్తరించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వానికి భూములు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తెలంగాణలో ప్రజాసౌకర్యం కోసం సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని 175 ఎకరాల రక్షణశాఖ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా.. 44వ నెంబరు జాతీయ రహదారి (కామారెడ్డి మార్గంలో), ఒకటో నెంబరు రాష్ట్ర రహదారి (సిద్దిపేట మార్గంలో) ఎలివేటెడ్ కారిడార్లు, టన్నెళ్ల నిర్మాణం ద్వారా ప్రజలకు చాలా సౌకర్యం కలగనుంది. మౌలికవసతుల కల్పన ద్వారా ప్రజాజీవనాన్ని సులభతరం చేసేందుకు గత పదేళ్లుగా ప్రధానమంత్రి మోదీ దేశ ప్రజలకు అందిస్తున్న గ్యారంటీకి ఇదొక ఉదాహరణ అంటూ కొనియాడారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. కంటోన్మెంట్ బోర్డు భూములు ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు కేంద్ర మంత్రి. అసలు జంటనగరాల్లో కంటోన్మెంట్ కలహం ఈ నాటిది కాదు. ఏళ్లుగా అక్కడి ప్రజలు నరకం చూస్తున్నారు. ఎప్పుడూ రోడ్లు మూస్తారో తెలియదు. ఎప్పుడు తెరుస్తారో తెలియదు. వాళ్లు చెప్పిందే శాసనం. చేసిందే శాసనం అన్నట్టుగా ఉంటుంది పరిస్థితి. కంటోన్మెంట్ రోడ్లు తెరిస్తే భాగ్యం.. లేదంటే చుట్టుపక్కల జనాల దౌర్భాగ్యం. కంటోన్మెంట్ రహదారులు తెలిచి ఉంటే%ొా% ఎర్లీ జర్నీ%ొా% లేదంటే లేట్ జర్నీ. దీనికి అలవాటు పడిపోయారు జనం. గతంలో కంటోన్మెంట్ ఏరియాపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య మాటల తూటాలు సైతం పేలాయి. దాదాపు 10వేల ఎకరాలు విస్తరించిన కంటోన్మెంట్ ఏరియాలో మూడు వేల ఎకరాల స్థలంలో సాధారణ ప్రజలు నివాసం ఉంటున్నారు. మిగతా ఏడు వేల ఎకరాల స్థలం ఆర్మీ, రైల్వే, కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో ఉంటుంది. రోజు లక్ష మంది వరకు కంటోన్మెంట్ రోడ్ ద్వారా ప్రయాణం చేస్తుంటారు. నగరం నడిబొడ్డున ఉన్నా%ొా% అభివృద్ధికి మాత్రం చాలా ఉన్నామని కంటోన్మెంట్ పరిసర ప్రజలు చెబుతున్నారు. ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చింది.

# తిరుమలలో పల్స్ పోలియో

**తిరుమల,మార్చి2:** దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా తిరుమలలో శనివారం పల్స్ పోలియో కార్యక్రమం జరిగింది. ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం ఈరోజు ఉదయం 6 గంటలకు తిరుమల ఆలయం ముందు ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనుంది. భక్తుల సౌకర్యార్థం తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో పల్స్ పోలియో చుక్కల నిర్వహణ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

అశ్విని ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండ్, జియన్ సి టోల్ గేట్, సిఆర్ ఓ, పిఎసి 1, 2, కొత్త బస్టాండ్, హెల్త్ ఆఫీస్, విక్యూసి 1, 2, ఏటిసి, ఎంబిసి-34, వరా హస్వామి విశ్రాంతి గఅహం 1, రాంభగీచా రెస్ట్ హౌస్ 1, కేకేసి, మేదరమిట్ట, పాపవినాశనం, సుపాదం, బాలాజీ నగర్ వినాయకఆలయం, బాలాజీ నగర్ బాలబడి, ఎస్వి హై స్కూల్, తిరుమల ఆలయం లోపల, వెలుపల, ఉద్యోగుల డిస్పెన్సరీలతో సహా మొత్తం 25 కేంద్రాలలో పోలియో చుక్కలు వేస్తారు.

# నా జీవితం కరీంనగర్ ప్రజలకే అంకితం



**కరీంనగర్:** కరీంనగర్ అభ్యర్థిగా ప్రకటించినందుకు మోదీకి ధన్యవాదాలుమీరు గర్వపడేలా పోరాటాలు చేసిన కరీంనగర్ ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడతా కరీంనగర్ నుండి భారీ మెజారిటీ గెలిపించి సత్తా చాటండికేంద్రం నుండి అధిక నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి చేస్తాకరీంనగర్ ప్రజలు తలెత్తుకు తిరిగేలా పనిచేస్తాజమ్మికుంటలో అడుగుపెట్టగానే ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం సంతోషంగా ఉందికరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటా–కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ పేరును జాతీయ నాయకత్వం ప్రకటించిన నేపథ్యంలో బండి సంజయ్ స్పందన...

## కరీంనగర్ ఎంపీ అభ్యర్థి గా బండి సంజయ్ కుమార్ పేరును మొదటి లిస్టులో ప్రకటించడంపై బిజెపి శ్రేణులసంబరాలు....



**కరీంనగర్:** భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం పోటీ చేసే అభ్యర్థుల మొదటి జాబితాలో బండి సంజయ్ కుమార్ పేరు ప్రకటించడంపై కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు సంబరాలు



నిర్వహించారు. హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ లో జరుగుతున్న ప్రజాహిత యాత్ర లో ఉన్న బండి సంజయ్ కుమార్ ను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నేతలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కరీంనగర్ బీజేపీ అసెంబ్లీ శ్రేణులు తెలంగాణ చౌక్ లో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రజాహిత యాత్రలో ఉన్న బిజెపి నాయకులు, కార్యకర్తలు జమ్మికుంట లోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులందరూ వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరు బండి సంజయ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బోయిన్పల్లి ప్రవీణ్ రావు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, సంపత్ రావు,కటకం లోకేష్, దుర్శెట్టి సంపత్, దూల శ్రీనివాస్, ఎండి ముజీబ్, ఉప్పరపల్లి శ్రీనివాస్, బొంతల కళ్యాణ్ చంద్ర, యువ క్రాంతి, ఈసంపల్లి మహేష్ , సంతోష్, కుమార్, శ్రీకాంత్, తోట అనిల్, తదితరులు పాల్గొన్నారు

# పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాన్ని సాధించాలి

**పటాన్ చేరు,**




ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామ బోధమయానంద అన్నారు. శనివారం తెల్లాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో గత నెలరోజులుగా తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యక్తిత్వ



వికాసా కార్యక్రమ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పలు అంశాలపై క్షుణంగా వివరించారు. విద్యార్థులు ఇష్టంతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని తెలిపారు. ప్రధానంగా విద్యార్థులలో పోటీత్వం పెరగాలన్నారు. దాని కారణంగా విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని తెలిపారు. ప్రధానంగా తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే అంశాలను శ్రద్ధగా వినాలని సూచించారు. ఉపాధ్యాయులు బోధించిన విషయాలను ఆచరణ పెడితే బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ గారి రమణ, సభ్యులు కవిత, రమణ, రామ్మూర్తి, వాలంటరీ లో షర్మిల తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రజాహిత యాత్రకు జమ్మికుంట ప్రజల నుండి అనూహ్య స్పందన

**ఎక్కడికి వెళ్లినా**
**బిజెపి మోదికే ఓటు వేస్తామని చెప్తున్నారు**
**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,**
**ఎంపీ బండి సంజయ్ కుమార్**





**కరీంనగర్:** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రజా హిత యాత్రకు జమ్మికుంట ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. జమ్మికుంట రూరల్, పట్టణ ప్రాంతాల్లో బండి సంజయ్ కుమార్ యాత్రకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా బీజేపీకి 350కిపైగా ఎంపీ సీట్లు వస్తాయితెలంగాణలో 17కు 17 ఎంపీ సీట్లు గెలుచుకుంటామనే నమ్మకం ఉందిఈనెల 4, 5 తేదీల్లో ప్రధానమంత్రి సభలో పాల్గొనేందుకు వెళుతున్నా...ఈనెల 8, 9 తేదీల్లో శివరాత్రి సందర్భంగా ప్రజాహిత యాత్రకు విరామంఇచ్చిన మాట మేరకు వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేసి తీరాల్సిన బాధ్యత కాంగ్రెస్ పై ఉందితెల్ల రేషన్ కార్డు ఉన్నా...రూ.500లకు గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలులో కోత పెడుతున్నరు90 లక్షల రేషన్ కార్డు కుటుంబాలుంటే... 50 లక్షల కుటుంబాలకు కోత పెట్టడం అన్యాయంప్రతినెలా ఉద్యోగులకు జీతాలివ్వకుంటే వాళ్లతో కలిసి సర్కార్ ను నిలదీస్తూనే ఉంటాం

కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై దొంగాట ఆడుతూ ప్రజలను మభ్యపెడుతున్నయ్కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలు జరిగాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కాగ్, విజిలెన్స్ సంస్థలు తేల్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ సైతం 6 గ్యారంటీల హామీల అమలు కోసం నిలదీయలేకపోతోంది

హైదరాబాద్ నుండి కరీంనగర్, రామగుండం రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం రక్షణ భూములివ్వడం హర్షణీయంరాజకీయాలను పక్కనపెట్టి అభివృద్ధిపై ద్రుష్టి పెడితే కేంద్రం ఏ విధంగా సహకరిస్తుందే ఇదే నిదర్శనంగత బీఆర్ఎస్ సర్కార్ కేంద్రాన్ని తిట్టడానికే పరిమితమైందే తప్ప ఏనాడూ అభివృద్ధిపై ద్రుష్టి పెట్టలేదుఇకనైనా కేంద్రాన్ని, మోదీని తిట్టడం మానుకుని ప్రజా సమస్యలపై ద్రుష్టి పెట్టాలిగత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ ఆరోపణలకే పరిమితమైతే తెలంగాణ ప్రజలు నష్టపోతారుతెలంగాణ అభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉంది10 ఏళ్లలో తెలంగాణలో దాదాపు రూ.10 లక్షల కోట్లకుపైగా నిధులిచ్చిందికేంద్రంలో మోదీని మళ్లీ ప్రధానిని చేస్తే శక్తివంతమైన భారత్ రూపుదిద్దుకుంటుందిభూదాన్ భూముల పేరుతో బోయినిపల్లి వినోద్ కుమార్ కుటుంబ అక్రమాలు నిజంగతంలో నేను ఈ అంశంపై ఆరోపణలు చేసిన మాట నిజంఆంధ్రజ్యోతి కథనంపై విచారణ జరిపి తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందేరాష్ట్ర ప్రభుత్వం కోరితే కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందివిచారణ పేరుతో కాంగ్రెస్ జాప్యం చేస్తూ 6 గ్యారంటీల అమలు అంశాన్ని పక్కదోవ పట్టిస్తున్నారు.

# పార్లమెంట్ లో దళిత, ముస్లింల, పీడిత ప్రజల గొంతుక ఎంఐఎం పార్టీ

**పాలకులు ఎవరైనా నిగ్గదీసి ప్రశ్నించి బాధితుల పక్షాన**
**పోరాడేది బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ**
**ఘనంగా ఎంఐఎం పార్టీ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
**దారుస్సలాంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన నగర**
**అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**




**కరీంనగర్ మార్చి 2:–** ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో, దేశంలో కుల, మత, వర్గ, లింగ విభేదాలు సృష్టించి బిజెపి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని, ఇటువంటి ప్రమాదకర పరిస్థితుల్లో భూమికోసం భుక్తి కోసం పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం పార్లమెంటు వేదికగా గొంతెత్తి ప్రశ్నించేది కేవలం ఎంఐఎం పార్టీ మాత్రమేనని, దేశంలో దళితులకు, ముస్లింలకు, బడుగు బలహీన వర్గాలకు, పీడితులకు, అణగారిన వర్గాలకు అండగా నిలిచి వారి పట్ల జరుగుతున్న దాడులు, దమననీతి, పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను పార్లమెంట్లో నినదించి, పాలకుల మెడలు వంచి, నిగ్గదీసి, బాధితుల పక్షాన నిలిచేది కేవలం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ మాత్రమేనని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు తెలంగాణ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. శనివారం ఎంఐఎం పార్టీ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో గులాం అహ్మద్ హుస్సేన్, పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంఐఎం జిందాబాద్.. అసదుద్దీన్ ఒవైసీ.. అక్బరుద్దీన్ ఒవైసీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. స్వీట్లు పంచి పెట్టారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ తమ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ల కృషి ఫలితంగా నేడు దేశ వ్యాప్తంగా ఎంఐఎం పార్టీ విస్తరించిందన్నారు. మహానియులైన దివంగత అబ్దుల్ వాహేద్ ఒవైసీ, సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీలు శ్రమించి, ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, పార్టీని త్యాగాల పునాదులపై నిర్మాణం చేశారన్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ సారథ్యంలో ఎంఐఎం పార్టీ 14 రాష్ట్రాల్లో విస్తరించడమే వారి పనితీరుకు నిదర్శనమన్నారు. గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో నగరంలో 36 డివిజన్లతో పాటు రూరల్ మండలంలో క్షేత్ర స్థాయిలో ఎంఐఎంను గడప గడపకు తీసుకెళ్లి బూత్ స్థాయిలో బలోపేతం చేశామన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా శ్రమించి 25 డివిజన్లను కైవసం చేసుకుంటామని, మున్సిపల్ కార్పొరేషన్ పై ఆకుపచ్చ జెండా ఎగురవేస్తామన్నారు. హైదరాబాద్ ప్రజలకు కరీంనగర్ ఎంఐఎం పార్టీ శాఖ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు గులాం అహ్మద్ హుస్సేన్. దేశంలోని పేద, పీడితుల కు అండగా, పార్లమెంట్లో, పలు రాష్ట్రాల్లోని అసెంబ్లీలలో పాలకుల మెడలు వంచి, గొంతెత్తి నినదించేందుకు, హైదరాబాద్ ప్రజలు అవకాశం కల్పించారు కాబట్టే, ఆమాత్రం దేశంలో బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్లో లక్షలాది మెజారిటీతో మరోసారి అసదుద్దీన్ ఒవైసీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎంఐఎం అభ్యర్థులను దేశవ్యాప్తంగా ఎక్కువ సంఖ్యలో గెలిపించేందుకు, దళిత, బలహీన వర్గాలు, ముస్లింలు ఒక్కటై, ఎంఐఎంను ఆదరించి అక్కున చేర్చుకొని అండగా నిలవాలని కోరారు. అనంతరం పెద్ద సంఖ్యలో హైదరాబాద్ లో నిర్వహించే పార్టీ ఆవిర్భావ దినోత్సవ బహిరంగ సభకు తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు ఖమరుద్దీన్, ఆతిన, కార్పొరేటర్ అఖీల్ ఫిరోజ్, నాయకులు అలిబాబా, అజర్, ఫసియుద్దీన్ ఖాలీద్, సాజిద్, షకిలుద్దీన్, సలీం, ఎజాజ్ ఖురేషి, హాజీ బాబా, షాకిర్ నహ్వి, అయూబ్ బాజమాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి స్థాపనలో

# విఫలమవుతున్న ఐరాస

రెండవ ప్రపంచ యుద్ధం (1939 - 45) నేపథ్యంలో 1945లో సంక్షోభాల నివారణ ఉద్దేశంతో ఏర్పడిన ఐక్యరాజ్యసమితి (ఐరాస) పలు దేశాల మధ్య నెలకొన్న తీవ్ర విభేదాలు, యుద్ధ వాతావరణం, ప్రత్యక్ష యుద్ధాలను నిలువరించడంలో విఫలం అవుతున్నట్లు గత చరిత్ర రుజువు చేస్తున్నది. 1914 - 19 మధ్య జరిగిన మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచ దేశాల ఉమ్మడి వేదికగా యుద్ధాల నివారణ ఉద్దేశంతో "లీగ్ ఆఫ్ నేషన్స్" అనబడే సంస్థ ఏర్పడింది. ఈ సంస్థ కూడా రెండవ ప్రపంచ యుద్ధాన్ని ఆపలేకపోవడంతో 1945లో పెద్ద ఎత్తున ఐరాస అనబడే పటిష్ట సంస్థ ఏర్పడి నేటికీ కొనసాగుతున్నది. ఐరాస ప్రయాణంలో ఎదుర్కొంటున్న పరిమితులు, సమకాలీన సంఘర్షణల నేపథ్యంలో పెద్దన్న పాత్ర పోషిస్తూ సంక్షోభాలను నిలువరించడంలో ఒకటికి పది సార్లు విఫలం కావడం, కాగితాల వరకు మాత్రమే పరిమితం కావడం విచారకరం.

**యుద్ధాల ముగింపులో ఐరాస ప్రేక్షక పాత్ర:**

2022 ఫిబ్రవరి 24న ప్రారంభమైన గత రెండేళ్లుగా కొనసాగుతున్న భీకర ఉక్రెయిన్ - రష్యా యుద్ధం ముంగింపేలేని నిప్పుల కొలిమి వలె కాలుతూ ఉన్నది. ఈ భీకర యుద్ధంలో ఇరుపక్షాల నుంచి 1.3 లక్షల ప్రాణాలు కోల్పోవడం, 4 లక్షల వరకు గాయపడడం జరిగింది. ఉక్రెయిన్ - రష్యా యుద్ధానికి ముగింపు పలకడానికి 23 ఫిబ్రవరి 2023న నిర్వహించిన అత్యవసర ఐరాస సర్వసభ్య సమావేశంలో యుద్ధాన్ని వెంటనే బేషరతుగా ఆపాలని 141 దేశాలు కోరగా, 07 దేశాలు వ్యతిరేకించగా, 32 దేశాలు ఓటింగులో పాల్గొనలేదు. మెజారిటీ సభ్యులు యుద్ధం ఆపాలంటూ రష్యాను కోరినప్పటికీ ఐరాస తీర్మానం ఏ విధమైన ప్రభావాన్ని చూపలేదు. 07 అక్టోబర్ 2023న ప్రారంభమైన ఇజ్రాయిల్ - హమాస్ యుద్ధం కూడా గత నాలుగు మాసాలకు పైగా కొనసాగడం, పాలస్తీనా ప్రాంతాలు నేల మట్టం కావడం, పిల్లలు సహితం ప్రాణాలను కోల్పోవడం, ఆవాస ప్రాంతాల్లో కూడా దాడులు జరగడంతో 29,000 వరకు పాలస్తీనీయన్లు, 1,410 ఇజ్రాయిలీల ప్రాణాలు గాల్లో కలవడం ఐరాసతో పాటు మానవాళి కూడా మౌనంగా చూస్తూనే ఉన్నది.

**అడ్డుపడుతున్న ఐరాస భద్రతా మండలి వీటో పవర్:**

ఐరాస భద్రతా మండలి (సెక్యూరిటీ కౌన్సిల్) సభ్య దేశాలకు వీటో పవర్ ఉండడం, శాశ్వత సభ్యుల మధ్య విభేదాలు నెలకొని ఉండడంతో ఉక్రెయిన్ - రష్యా యుద్ధానికి చరమ గీతం పాడడంలో, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను తగ్గించడంలో ఐరాస విఫలం అవుతున్నది. బలమైన దేశాలు భద్రతా మండలిలో సభ్యులు కావడం, ఆ సభ్యులకు వీటో పవర్ ఉండడంతో ఎవరి దారిలో వారు నడవడంతో సంక్షోభాల పరిష్కారం ఎండమావిగా తోస్తున్నది. ఇలాంటి సందర్భాల్లో ఐరాస ప్రేక్షక పాత్రను వహించడం, పీస్ కీపింగ్ మిషన్స్ పంపడానికి మాత్రమే పరిమితం కావడంతో యుద్ధాలకు ముగింపు కనిపించడం లేదు. ప్రపంచ శాంతి భద్రతలను కాపాడడానికి ఐరాస భద్రతా మండలిలో సభ్యత్వం ఉన్న 5 దేశాల నిర్ణయాలు మాత్రమే పరిష్కారానికి అర్హత కలిగి ఉండడంతో మిగిలిన 190 సభ్య దేశాల అభిప్రాయాలకు విలువ లేకుండా పోతున్నది. ఐరాస భద్రతా మండలి శాశ్వత సభ్య దేశాల చేతుల్లో నిర్ణయాలు ఉండడం, ఐదు సభ్య దేశాలు ఏకాభిప్రాయాలకు రాకపోవడంతో ఐరాస ఏర్పాటు ఉద్దేశాలు నీరుగారి పోతున్నాయి.

**ఐరాస భద్రతా మండలిని విస్తరించలేమా !**

భద్రతా మండలిని విస్తరించి భారత్ లాంటి మరి కొన్ని దేశాలను భద్రతా మండలిలోకి శాశ్వత సభ్యులుగా తీసుకోవడం, వీటో పవర్ సూత్రాన్ని తొలగించి మెజారిటీ సభ్యుల అభిప్రాయాలను విధిగా అమలు పరచడం, భద్రతా మండలి సభ్యత్వాలను కాలపరిమితులతో మార్చడం, పీస్ కీపింగ్ మిషన్స్ స్వతంత్రంగా పని చేయడం, దౌత్య పరిష్కారాలను వెతకడం లాంటి సంస్కరణలు తీసుకుంటేనే ఐరాస నిర్ణయాలకు విలువ ఉంటుంది, ప్రపంచ శాంతి నీడ భూగోళ మానవాళిని సంరక్షిస్తుంది.

ఐరాస ఉద్దేశాలు ఆదర్శప్రాయంగా ఉన్నప్పటికీ వాటి అమలుకు నియమనిబంధనల సంకెళ్లు పడడంతో యుద్ధాలను నిలువరించడంలో ఐరాస ప్రేక్షక పాత్రగా మిగిలి పోవడం విచారకరం, ఆక్షేపణీయం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# నారాయణస్వామి దేవస్థానములో పూజలు





**చంద్రశేఖరపురం :** మండలంలోని మిట్టపాలెంలో వెలసిన నారాయణ స్వామి దేవస్థానంలో శనివారం దేవస్థానం పూజారులు ప్రత్యేకపూజలు నిర్వహించా రు.మహా శివరాత్రి మహెూత్సవములలో భాగంగా ఆలయ వ్యవస్థాపక ఛైర్మెన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ , ఆలయ కార్యనిర్వహణధికారి గిరిరాబు నరసింహా బాబు ఆధ్వర్యంలో శనివారం గణపతి పూజ, కలశస్థాపన, నవగ్రహ మండపారాధాన,గణపతి, మహనారాయణ మూలమంత్ర పంచసూక్త సహిత, మహసుదర్శన హెూమము, మృతికా సంగ్రహ, దీక్షాహెూమములు, పల్లకీ సేవ, గ్రామోత్సవము జరిగినది. ఈ కార్యక్రమమంలో కొమ్మినేని వెంకటరావు, ఉభయదాతలు శ్రీ తులసి సుధాకర్ శ్రేష్టి, శ్రీమతి వెంకట లక్ష్మి సుప్రజ, పోరుమామిళ్ల, భక్తులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొనారు.

# ఘనంగా పిడిసిసి బ్యాంక్ దోర్నాల బ్రాంచ్ ప్రారంభోత్సవం





**దోర్నాల :** పెద్ద దోర్నాలలో పిడిసిసి బ్యాంక్ ను ఆ బ్యాంక్ చైర్మన్ వైయం ప్రసాద్ రెడ్డి శనివారం ప్రారంభిమాచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ సిబ్బంది రైతులకు మెరుగైన సేవలు అందించాలని సూచించరు. రైతులకుసకాలంలోఋణాలు మంజూరుచెయ్యాలనిఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీఈఓ కోటిరెడ్డి, డైరెక్టర్ బాలగురవయ్య, ఏజియం బాల కుమారి, బ్యాంక్ మేనేజర్ సుబ్బయ్య, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు, సోసైటీ బ్యాంక్ చైర్మన్ వెన్నా కాశిరెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, మండల వైసీపీ కన్వీనర్ గంటా రమణారెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, బట్టు సుధాకర్ రెడ్డి, అంబటి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ బూత్ ను పరిశీలించిన పామూరు సిఐ



**పామూరు బీ**

మండలోని నర్రమారెళ్ళ గ్రామములో పోలింగ్ బూత్ ను పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నాయక్ శనివారం పరిశీంచడం జరిగింది. రానున్న ఎన్నికల్లో ఓటర్లకు అన్ని సౌకర్యాలు కలిపించే విధంగా పోలింగ్ బూత్ ఉండాలన్నారు. అనంతరం ఆ గ్రామస్థులతో మాట్లాడారు. జరిగేఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయసంఘటనలు జరగకుండ ఉండేందుకు ప్రజలు పోలీసులకు సహకారరించాలని కోరారు. ఈయన వెంట స్థానిక ఎస్సై మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# టిడిపి నుంచి వైసీపీలోకి వలసలు



**సంతమాగులూరు:** మండలంలోని గురిజేపల్లి గ్రామానికి చెందిన 10 టీడీపీ కుటుంబాలు శనివారం ఏల్చూరు ఎంపీటీసీ సభ్యులు ఓరుగంటి కోటిరెడ్డి ఆధ్వర్యంలో అద్దంకి వైయస్సార్ పార్టీ సమన్వయకర్త హనిమిరెడ్డి సమక్షంలో వైయస్సార్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. కొత్త పాత కలయికతో ప్రతి ఒక్కరూ వైయస్సార్ పార్టీ గెలుపుకు కృషి చేసి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని హనిమిరెడ్డి సూచించారు. వైయస్సార్ పార్టీ సంక్షేమ పథకాలు నచ్చి అందరూ పార్టీలో చేరుతున్నారని ఆయన తెలియజేశారు.

# రబీ పంట నమోదు ముసాయిదా జాబితా ప్రదర్శన



**జే పంగులూరు :** 2023 - 24 రబీ కాలానికి సంబంధించి పంట నమోదు, రైతుల ఈకేవైసీ పూర్తి చేసి 1 వ తేదీ నుండి 3 వ తేదీ వరకు సామాజిక తనిఖీ కొరకు రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయలలో ముసాయిదా జాబితను పంగులూరు మండలంలోని రేనింగవరం రైతు భరోసా కేంద్రంలో ప్రదర్శించారు. ఈనెల 5వ తేదీ లోపు పంట నమోదు జాబితాలో తప్పులు ఉన్నట్లయితే సరిచేసుకోనుటకు అవకాశం కల్పించారు. కావున మండలంలోని రైతు సోదరులు రైతు భరోసా సిబ్బందిని కలిసి పంటనమోదు జాబితాలను చూసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈనెల 8వ తేదీన తుది జాబితాను విడుదల చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి తెలియజేసారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి



**బల్లికురవ:** సంతమాగులూరు మండలం పుట్టావారి పాలెం లోని కార్యాలయం నందు అద్దంకి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బల్లికురవ మండలంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నాయకులందరూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. తెలుగుదేశం జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల వద్దకి బలంగా తీసుకువెళ్లాలని రవికుమార్ తెలియజేశారు. తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం అనే విషయాన్ని ప్రజలకు వివరించాలని ఆయన నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల వద్ద ఎండ గట్టాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజకీయపరంగా ఏ సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని రవికుమార్ తెలియజేశారు.

# నేల బావిలో గుర్తుతెలియని మృతదేహం కలకలం



**మార్టూరు:** , మార్టూరులోని లంబాడి తండాకు వెళ్లే రహదారిలో నేల బావి నందు శనివారం గుర్తుతెలియని మృతదేహం కలకలం రేపింది. నేలబావి నుండి దుర్వాసన వస్తున్నడంతో గొర్రెల కాపరులు బావిలో మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మార్టూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీయించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కనిగిరిలో నీటికోసం జనంఇక్కట్లు

## సబ్ లీడ్ సినిమాలు చూపిస్తున్న పాలక, ప్రతిపక్షాలు ఒక ప్రకటనలో ద్వజమెత్తిన సిపిఎం నాయకులు శేషయ్య



**కనిగిరి :** కనిగిరిలో గత 15 రోజులుగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా ఆగిపోయిందని దానివలన ప్రజలు నీటికోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపియం పార్టీ జిల్లా నాయకులు పీవి శేషయ్య ఒక ప్రకటనలో శనివారం తెలిపారు.అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, ఇటు ప్రతిపక్ష పార్టీ నాయకులు వ్యూహం, రాజధాని సినిమాలు ప్రజలకు చూపిస్తూ ఓటర్లకు గాలం వేస్తున్నారే తప్ప ప్రజల సమస్యలు గాలికి వదిలేచరని విమర్శించారు. నీటి సమస్యకు కారణం ప్రధానంగా మున్సిపల్ అధికారులు, పాలకులే నని ఆరోపించారు.గత బిల్లులు రాకపోవడం, ఇకపై బిల్లులు వస్తాయన్న నమ్మకం లేకపోవడంతో నీటి సరఫరాను కాంట్రాక్టర్లు నిలిపివేశారని పేర్కొన్నారు. ఎవరికైనా అత్యవసరంగ నీళ్లు కావలసి వస్తే ట్యాంకర్ 400 రూపాయలకు కొనుగోలు చెయ్యాల్సి వస్తుందని తెలిపారు.రెక్కడితే గాని డొక్కాడని పేదలకు వందలరూపాయలుపెట్టి నీటిని కొనడం సాధ్యమేనా అని పాలకులను ప్రశ్నించారు.. అధికార,ప్రతిపక్ష పార్టీలు వచ్చే ఎన్నికల్లో గెలుపు సాధించేందుకు అవసరమైన వ్యూహాల్లో మునిగిపోయారని దినపత్రికల్లో ఒక పార్టీ నుండి మరో పార్టీకి వలసలు ప్రధాన వార్తలు అయ్యాయి తప్ప ప్రజల ఇబ్బందుల వైపు దృష్టి సారించడం లేదని ద్వాజమెత్తారు .క్షేత్రస్థాయిలో ప్రజలను కలిసి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని సమస్య పరిష్కారానికి అవసరమైన కార్యాచరణ చేపట్టడం తమ బాధ్యతని ప్రజాసంఘాలు గుర్తించకపోవడం దారునమని తెలిపారు.తక్షణమే కనిగిరి పట్టణ పరిధిలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

# MRPF రాష్ట్ర ప్రచార కార్యదర్శి గా షేక్. సాజీద్ నియామకం



**ప్రకాశం జిల్లా :** ప్రకాశం జిల్లా కంభం పట్టణమునకు చెందిన షేక్. సాజిద్ (బి. టెక్, ఎం. బి. ఏ ) ను ముస్లిం రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గా నియమిస్తున్నట్లు ఎం ఆర్ పి ఎఫ్ వ్యవస్థాపకుడు డాక్టర్ షేక్ మహబూబ్ బాషా తెలియజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ లో ఎన్నికైన ఆయనను రాష్ట్రము లోని పలువురు ముస్లిం నేతలతో పాటు జిల్లా లోని ముస్లిం సోదరులు, మిత్రులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్. సాజిద్ మాట్లాడుతూ త్వరలో గిద్దలూరు నియోజకవర్గం లో ముస్లిం గర్జన సభను ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# గోడపత్రికను ఆవిష్కరించిన తాటిపర్తి



**యర్రగొండపాలెం :** నియోజకవర్గం త్రిపురాంతకం మండల కేంద్రంలో వెలసిన శ్రీబాలత్రిపురసుందరి దేవి అమ్మవారి ఆలయంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలుచేశారు.ఈ పూజాకార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి తాటిపర్తి చందశేఖర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయానికి వచ్చేభక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండ చూడాలని ఆదేశించారు. అనంతరం మహా శివరాత్రి సందర్భంగా గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు,వైసీపీ నాయకులు,ఆలయ అధికారులు పాల్గొన్నారు

# నేడు మండలంలో రాష్ట్ర మంత్రి పర్యటన వివరాలు



**సింగరాయకొండ :** మండలంలో ఉదయం 8 గంటలకు సింగరాయకొండ మండలం ఆర్టీసీ బస్టాండ్ నందు నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనేదరు. 9:30 గంటలకు వివాహ వేడుకలలో పాల్గొనేదరు, 10 గంటలకు సింగరాయకొండ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని పంపిణీ కార్యక్రమం, అనంతరం వికలాంగుల ట్రై సైకిల్ పంపిణీ, స్త్రీలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం, మధ్యాహ్నం 3 గంటలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం లో పాల్గొనదరని మండల అధ్యక్షులు సామంతుల రవికుమార్ రెడ్డి తెలియజేశారు. కావున ఈ కార్యక్రమాలకి మండల నాయకులు సర్పంచులు జడ్పీటీసీలు ఎంపీటీసీలు సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు వివిధ హెూదాలో ఉన్నటువంటి చైర్మన్లు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరడం జరిగింది.

# శంఖారావం సభను విజయవంతం చేయాలని పిలుపు : ఎమ్మెల్యే స్వామి, సత్య





**టంగుటూరు :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువగళ రథసారథి చేపట్టిన శంఖారావం సభను విజయవంతం చేయాలని కొండపి శాసనసభ్యులు డా. డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పిలుపునిచ్చారు. ఒంగోలు హైవేపై ఉన్న %×ూజ% ఎదురుగా ఉన్న దామచర్ల వారి కంపెనీ లో శనివారం ఆరు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద6 ఎమ్మెల్యే స్వామి ఈ నెల 8న కొండపి నియోజకవర్గ పరిధిలో జరగనున్న శంఖారావం సభ విజయవంతానికి టీడీపీ జేనసేన నేతలు కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నారా లోకేష్ విరామం లేకుండా రాష్ట్రం అంతా సుడిగాలి పర్యటనలు చేస్తూ టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్నారని, అలానే చంద్రబాబు నాయుడు రా. కదలిరా కార్యక్రమంతో రాష్ట్ర ప్రజల్లో చైతన్యం నింపుతున్నారని తెలిపారు. ఇదే ఉత్సాహంతో 2024 ఎన్నికల్లో టీడీపీ జేనసేన కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయన్నారు. ఎక్కడ చూసినా టీడీపీ జనసేన కూటమి గురించి ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగుతోందన్నారు. భవితారాల భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరారు. వైసీపీ ప్రభుత్వ మోసకారి మాటాలు నమ్మి యువత మోసపోయారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఉద్యోగాలు వచ్చేవరకు యువగల నిధి ద్వారా నిరుద్యోగులకు ప్రతి నెల 3000 రూపాయలు టీడీపీ జనసేన ప్రభుత్వం అందిస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ 6 ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సత్య నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు తోపాటు ఆరు మండలాల టీడీపీ జనసేన అధ్యక్షులు పాల్గొన్నారు.



# మండలంలో 4,904 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు




**అద్దంకి:** సంతమాగులూరు ప్రాథమిక వైద్యశాల పరిధిలో ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్య అధికారి డాక్టర్ నిర్మల్ కుమార్ శనివారం తెలియజేశారు. మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, స్లం ప్రాంతాలతో కలిపి 4,904 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయినట్లు ఆయన చెప్పారు. స్లం ప్రాంతాలలో చిన్నారుల కోసం ప్రత్యేకంగా మూడు మొబైల్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ నిర్మల్ కుమార్ తెలియజేశారు. కావున ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఆయన కోరారు.

# టోక్యోలో రష్మికకు అపూర్వ స్వాగతం

క్రంచీరోల్ అనిమీ అవార్డ్స్'లో భారత్ తరపున పాల్గొనేందుకు స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా జపాన్ రాజధాని టోక్యోకి వెళ్లింది . శనివారం టోక్యోలో ఈ అవార్డ్స్ వేడుక జరగనుంది. గ్లోబల్ ఈవెంట్‌గా జరుగుతున్న ఈ అవార్డ్స్ కార్యక్రమంలో భారతదేశం తరపున రష్మిక రిప్రెజెంట్ చేస్తోంది. ఈ గౌరవం దక్కిన ఏకైక నటిగా రష్మికా మందన్నా రికార్డ్ క్రియేట్ చేసింది. అయితే టోక్యో ఎయిర్ పోర్ట్‌లో ఆమెకు జపాన్ ఫ్యాన్స్ సర్‌ప్రైజింగ్ వెల్కమ్ చెప్పారు. రష్మిక ఫొటోస్‌తో డిజైన్ చేసిన ప్లకార్డులు చూపిస్తూ ఆమెను ఆహ్వానించారు. ఎయిర్ పోర్ట్‌లో అభిమానులు ఇచ్చిన వెల్కమ్‌తో రష్మిక ఆశ్చర్యపోయింది. సర్‌ప్రైజ్ అవుతూ వారికి హాయ్ చెప్పింది. 'పుష్ప, డియర్ కామ్రేడ్' వంటి సినిమాలతో నేషనల్ క్రష్‌గా మాత్రమే కాదు.. గ్లోబల్‌గా రష్మిక అభిమానులను సంపాదించుకుంది. జపాన్‌లోనూ ఆమెకు ఫ్యాన్స్ ఉన్నారు. వారు తనపై చూపిస్తున్న ప్రేమకు పొంగిపోతూ.. రష్మిక తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం రష్మిక మందన్నా 'పుష్ప 2', 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాలతో పాటు ఓ హిందీ ప్రాజెక్ట్‌లోనూ నటిస్తోంది.







# పుష్ప-2 గురించి రోజుకో సంచలన వార్త


సమంత తరహాలో జాన్వీ ఎంట్రీ సాంగ్

పుష్ప-2 గురించి రోజుకోవార్త సంచలనం కలిగిస్తోంది. ఇప్పుడీ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో మరోవార్త సంచలనంగా మారింది. అతిలోక సుందరి తనయ జాన్వీ కపూర్ 'పుష్ప-2'లో మెరవనుందని అంటున్నారు. బన్నీతో ఆడిపాడి అలరించనుందా అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. అధికారిక ప్రకటన రాలేదు కానీ ప్రస్తుతం టాలీవుడ్‌లో ఈ వార్త విపరీతంగా వైరల్ అవుతోంది. 'పుష్ప' సినిమాలో 'ఊ అంటావా మావా...' అంటూ పాట ఎంత ఊపు ఊపిందో తెలిసిందే. అందులో సమంత చేసిన అందాల సందడి అంతా ఇంతా కాదు. 'పుష్ప 2'లో కూడా ఆ తరహాలోనే ఓ ప్రత్యేక గీతం ఉంటుందని మొదటి నుంచి టాక్ నడుస్తోంది. ఇప్పటిదాకా పలువురి బాలీవుడ్ తారల పేర్లు వినిపించాయి. తాజాగా జాన్వీ కపూర్ పేరు బలంగా వినిపిస్తోంది. పుష్పరాజ్ పక్కన జాన్వీ కాలు కదపడానికి రెడీ అవుతోందని తెలుస్తోంది. మరి ఈ ప్రత్యేక గీతంలో ఆడి పాడడానికి సై అన్నారా? లేదా అన్న విషయంపై ఇంకా ఎలాంటి స్పష్టత లేదు. ఇప్పటికే జాన్వీ తెలుగులో రెండు ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉంది. ఎన్టీఆర్ 'దేవర' చిత్రంతోపాటు రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో కూడా జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోన్న సంగతి తెలిసిందే! చరణ్ సినిమా వేసవిలో ప్రారంభం కానుంది. 'పుష్ప 2'లో ప్రత్యేక గీతానికి జాన్వీ 'ఊ' అంటే టాలీవుడ్ స్టార్స్ ఎన్టీఆర్, రామ్‌చరణ్, అల్లు అర్జున్‌లతో కలిసి నటించిన కథానాయిక అవుతుంది జాన్వీ.

# విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ అప్‌డేట్ ఇచ్చాడు విజయ్ దేవరకొండ. త్వరలోనే టీజర్ రానుంది అంటూ ఎక్స్‌లో రాసుకోచ్చాడు.




**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, **RNI Title Code: TELTEL12270**, Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com

RNI NO : TELTEL/2023/86487